[“LIBERTY DOES NOT DESCEND TO A PEOPLE. A PEOPLE MUST RAISE THEMSELVES TO LIBERTY. IT IS A BLESSING THAT MUST BE EARNED BEFORE IT CAN BE ENJOYED”

AN EDIG ON THE MAIN BUILDING OF CENTRAL SECRETARIAT, NEW DELHI.

“స్వాతంత్ర్యం ఏ ప్రజకీ పైనుండి దిగిరాదు. ప్రజలే స్వాతంత్ర్యపు ఔన్నత్యానికి ఎదగాలి. ఆ వరాన్ని ముందుగా సాధించిన తర్వాత దానిని అనుభవించాలి.”

ఏమిటి ఈ వాక్యాల అర్థం? ఇది ఆంగ్లేయులు భారతీయులకి యుగ యుగాలకీ ఇచ్చిన సందేశమా? ఉపదేశమా? సలహా? ఛాలెంజ్? ఇన్సల్ట్? వార్నింగ్? ఏమిటుది??]

* * *


వర్షం కురుస్తూ ఫాగ్ నిండిన ఓ చల్లటి లండన్ సాయంత్రాన ఇద్దరు డిగ్నిఫైడ్ ఇంగ్లీష్ జెంటిల్‌మెన్ పాల్‌మాల్ ప్రాంతంలో ఓ క్లబ్‌లో భోజనం చేస్తున్నారు. తెలుగు భాష మీద గంగవెర్రి వున్నవాళ్ళు సరదాపడతారని భోజనం చేస్తున్నారు అని రాయడం జరిగింది కాని అది నిజమైన సంఘటనని, సిసలైన పదాలతో వర్ణించడంలో ఓటమిని సూచిస్తుందేమోనని పిసరంత అనుమానం. వాళ్ళు లేట్ డిన్నర్ తీసుకుంటున్నారు. వాళ్ళిద్దరూ డెబ్బైయేళ్ళు దాటిన వృద్ధులు. ఇద్దరూ ఇండియాలో సివిల్ సర్వెంట్స్‌గా పనిచేసి రిటైర్ అయిన వాళ్ళు. తమ జీవితాలలో దాదాపు నలభై ఏళ్ళదాకా ఆ దేశంలో గడిపి ఆ దేశ చరిత్రలో భాగం పంచుకున్న మనుషులు. నిజానికి వాళ్ళకి ఇంగ్లండ్ కన్నా ఇండియా నిజమైన దేశం. ఇంగ్లండ్‌లో వాళ్ళు పూర్తిగా ఏనాడూ ఇమడలేక పోయారు. ఏలియన్‌లలా ఫీలయేవారు వాళ్ళు. వాళ్ళిద్దరికీ బ్రిటిష్ ప్రభుత్వం నైట్‌హుడ్ ఇచ్చింది.

ప్రతి వారం పదిహేను రోజులకి ఇలా సాయంత్రాలు గడపడం వాళ్ళకి అలవాటు.

బయట వర్షం. లండన్ పురవీధులు లైట్ల వెలుతురులో కురుస్తున్న వానలో మెరుస్తున్నాయి. వాన నీరు దుమ్మూ, ధూళిని కడిగి నగరాన్ని శుభ్రం చేస్తున్నది.

ఆ ఇద్దరు వ్యక్తులూ అధికారిక జీవిత కాలంలో ఎన్నో అనుభవాలని చవిచూశారు. మంచీ-చెడూ, గెలుపు-ఓటమి, మంచిరోజులు-చెడు రోజులు చూశారు. అన్ని దశాబ్దాల అనుభవాలు వారి మనోఫలకం మీద ప్రతిఫలించి క్షణాలలో మారిపోయే స్మృతుల వరదలు వారిని ముంచివేస్తున్నాయి. ఆ అనుభవంలో వారికి ఆనందం వుంది. నాస్టాల్జియా ఈజ్ డిలైట్‌ఫుల్.

“నేను ఇండియాని మిస్ అవుతున్నాను రాబర్ట్. ప్రతి క్షణం ఆ జ్ఞాపకాలు నాకు ఇండియాని గుర్తు చేస్తూనే వున్నాయి” నిట్టూరుస్తూ గ్లాస్‌లోని స్కాచ్ సిప్ తీసుకున్నాడు సర్ బేసిల్ మూర్. బేసిల్ ఆరడుగుల నాలుగంగుళాల మనిషి. ఇండియన్ ఆర్మీలో బ్రిగేడియర్ జనరల్‌గా రిటైరయ్యాడు. జాలీ గుడ్



ఫెలో. ఆ పెద్ద హేండిల్ బార్ మీసాలు, గంభీరమైన భారీ కాయం వెనక అన్నింటినీ తేలిగ్గా తీసుకుని జీవితాన్ని హాయిగా గడపడం తెలిసిన వ్యక్తి వున్నాడు. పోలోగేమ్స్, స్క్వాష్ ఆడి అలిసిపోయాక తనివితీరా తాగి కడుపునిండా తినే మనిషి. ఎదుటి మనుషులని అంచనా వేసి తన విధినిర్వహణలో ఏ మాత్రం తడబాటు లేకుండా చురుకుగా, ఎఫెక్టివ్‌గా పనిచేసే మనిషి. వెరీ పాప్యులర్.

సర్ రాబర్ట్ బ్రూమ్స్ ఫీల్డ్ అన్నాడు.


“వెల్! నాకు తెలియదు బేసిల్. ఆ అనుభవాలు ఎన్నో ఏళ్ళనాటివి. అసలు ప్రశ్న ఏమిటంటే మనం అసలు ఇండియాని మరిచిపోవడం సాధ్యమా అని. అదే మనకి తెలిసిన రియాలిటీ.”

అతడి గుబురు కనుబొమల కింద నీలికళ్ళు కాండిల్ కాంతిలో మెరిశాయి.

నిజమే! ఆ జ్ఞాపకాలు నిజమైనవి. వాటికి అస్తిత్వం వుంది. ఎమోషనల్ నేపథ్యం వున్నది. ప్రేమ, అనురాగం, ద్వేషం, విషాదం, ఆనందం... అన్ని రకాల విరుద్ధ భావాలు... వాళ్ళ చేతుల్లోంచి జారిపోయిన ఆంగ్ల రాజ్యం గురించి

# చరిత్ర సమయం అను నేకెడ్ ఫకీర్ కథ

కె. సదాశివరావు



సామ్రాజ్య వాద జాత్యహంకారులకు ఆయన
'నేకెడ్ ఫకీర్' అయితే, భారతీయులకు
'జాతిపిత'గా అత్యంత గౌరవనీయులు.
అక్టోబర్ 2, మహాత్ముని జన్మదిన సందర్భంగా యీ కథ
—ఎడిటర్

ఆలోచిస్తే వాళ్ళ మనస్సు వికలమవుతుంది. గుండెలు పగిలే ట్రాజెడీ వాళ్ళ మనసుల లోతుల్లో వుంది.

వారి అధికార కాలంలోనే బ్రిటిష్ మహా సామ్రాజ్యం, బ్రిటిష్ ఎంపైర్ చేజారిపోయింది. మూడున్నర శతాబ్దాలు అవిచ్ఛిన్నంగా సాగిన మధుర స్వప్నం అంతమయింది. భూగోళం మీద వున్న దేశాలలో దాదాపు మూడవ వంతు మీద వున్న ఆంగ్లేయుల సార్వభౌమత్వం వారి పిడికిలి నుండి జారింది. మహా సామ్రాజ్యం కూలిపోయింది. ముక్కలు ముక్కలుగా పగిలి — ఆ శకలాలు దేశాలుగా మారిపోయాయి. అవి స్వతంత్ర దేశాలు- కొత్త సమస్యలు తలెత్తాయి. జాతిపరమైన, మతపరమైన ప్రాంతీయతత్వపు, భాషాతత్వపు వివాదాలు తలెత్తి టెర్రరిజమ్‌కి, రక్తపాతానికి దారితీసి ప్రజలని సుఖపడనీయలేదు. వారి పరిస్థితి ఎప్పటిలాగానే వుండిపోయింది.

నిశ్శబ్దాన్ని చీలుస్తూ
అన్నాడు బేసిల్ మూర్—
"ఆ దేశ చరిత్రలో మన భూమిక మీద నీ
అభిప్రాయమేమిటి రాబర్ట్?"

రాబర్ట్ బ్రూక్స్ ఫీల్డ్ కాసేపు ఆలోచించి అన్నాడు —
"ఆల్‌రైట్ అనుకుంటాను. మనం మన బాధ్యతలని బాగానే నిర్వహించామనే అనుకుంటున్నాను. కాని కొన్ని సంఘటనల మీద వేరువేరు అభి

ప్రాయాలు వుండడంలో ఆశ్చర్యం లేదు. కానీ అన్నీ కలిపి చూస్తే మన నిర్వహణలో నాకు పెద్ద లోపాలు కనిపించడం లేదు. డూ యు ఎగ్రీ విత్ మి?"

"ఎస్. కాని డైయర్ చేసినది..." అర్థోక్తితో ఆగాడు.

"అది అమానుష చర్య. అది మన చరిత్రకే మాయని మచ్చ. అదృష్ట వశాత్తూ మనం అందరం డైయర్‌లం కాదు బేసిల్" నిట్టూర్చాడు.

"థాంక్ గాడ్ ఫర్ దట్ రాబర్ట్! డైయర్ అంత దారుణమైన పనిచేసి నిరాయుధులైన వారిని కాల్చి చంపినా మనవాళ్ళు అతడినే సపోర్ట్ చేశారు. అతడు తన డ్యూటీని చేస్తున్నాడనీ, అతడి ఉద్దేశాలలో లోపం ఏమీ లేదని... స్ట్రిక్ట్‌గా న్యాయాన్ని అమలుపరచాలనీ, శాంతిభద్రతల కోసం చర్య తీసుకోవ డంలో తప్పేమిటని వారి ప్రశ్న."

"How foolish!"

"గాంధీని గురించి నీ అభిప్రాయమేమిటి రాబర్ట్?"

"నా అభిప్రాయంలో ప్రత్యేకత ఏమీ లేదు. ఇప్పుడు యావత్ ప్రపంచానికి తెలుసు గాంధీ అంటే ఏమిటో. నేనేం చెప్పగలను?"

"అతడిని మనం ఫెయిర్‌గా ట్రీట్ చేశామంటావా? అతడు అలా తన పథకాలలో, తన రాజకీయ కార్యక్రమాలలో విజయవంతం కావడానికి కారణం ఏమిటి? మనం అతడిని దయతో చూశామా? బాధించామా? **We are a liberal, Civilized people.**"

కొద్ది నిముషాలపాటు ఆలోచించాడు రాబర్ట్ బ్రూమ్ ఫీల్డ్. చేతిలోని బ్రాందీ గ్లాసు అలాగే వుండిపోయింది. ఫైర్ ప్లేస్‌లో నుండి వేడి వస్తున్నది. హాయిగా వెచ్చగా వుంది.

"గాంధీ విజయాలకి దారితీసిన కారణాలను అంత తేలికగా చెప్పడం కష్ట మేమో బేసిల్. చరిత్ర మనకి అతిచేరువలో వుంది. **Too recent to analyse.** ఇంకా కొంత కాలం పోతేకాని వీలుకాదు. కాని ఒకటి నిజం. ఏ ప్రజలు ఏ పరిస్థితుల్లో ఎలా ప్రవర్తిస్తారో చెప్పగలగటం ఎవరికీ సాధ్యం కాదు అనుకుంటాను బేసిల్." బ్రాందీ సిప్ తీసుకున్నాడు.

"ఏది ఏమైనా గాంధీ ఒక నిజాన్ని ప్రపంచానికి తెలిపాడు- పట్టుదల, కార్యదీక్ష వున్న వ్యక్తి ఏమైనా చేయగలడని. అతడి పేరు వింటే మనకి హడలు. **He scored the devil out of us and he finally managed to kick us in the parts and send us packing.**"

ఇద్దరూ నవ్వారు.

ఎందుకో వారికే నవ్వొచ్చింది. గర్భదరిద్రుడిలా వుండే ఓ నేకెడ్ ఫకీర్ మహత్తరమైన సామ్రాజ్యాన్ని ఓడించడంలో ట్రాజెడీకన్నా కామెడీ పాలే ఎక్కువగా వున్నట్లు వారికి తోచింది.

బయట సన్నగా వాన కురుస్తోంది. లండన్ ఫాగ్ దట్టమైంది.

** ** **

ప్రిసైడింగ్ మేజిస్ట్రేట్ రాబర్ట్ బ్రూమ్‌ఫీల్డ్‌కి ఆ రాత్రి నిద్ర పట్టలేదు. సరిగా భోజనం తినకపోతే భార్య ఎమిలీ అతడితో పోట్లాడింది. కాని అతడి మనసు డిన్నర్‌మీద లేదు. ఎక్కడో వుంది.

"బాబ్ డార్లింగ్! నీ కేసులని డైనింగ్ టేబుల్ మీదికి తెచ్చి ఆకలి చంపు కుని మా ఆకలి చంపకు. అసలే సన్నగా, నీరసంగా వున్నావు. ఈ సూప్ మరో బౌల్ తీసుకో. మటన్ ముక్క మరోటి తిను. నీకిష్టమైన కారమెల్ పుడ్డింగ్ చేశాను" అంది ఎమిలీ.

"సారీ డియర్- ఆకలి లేదు" పరధ్యానంగా అన్నాడు.

"రెక్కలు ముక్కలు చేసుకుని వండేది మనుషులు తింటారని. ఇలా వదిలేస్తే మనం ఇలాగే వుంటాం, సర్వెంట్స్ బాగా తిని బలిసి మజా చేస్తున్నారు" అంది బిట్టర్‌గా.

"ప్లీజ్ డార్లింగ్, నన్నొదిలేయ్. నాకు వేరే ముఖ్యమైన పని వుంది- ఎక్స్యూజ్ మీ" అని లేచిపోయాడు నాప్‌కిన్ టేబుల్‌మీదికి విసిరేసి.

ఎమిలీ అసహాయంగా చూసింది.

రాబర్ట్ బ్రూమ్‌ఫీల్డ్ 1908లో ICSలో చేరి ఇండియా వచ్చాడు. ట్రెయినింగ్ పూర్తయాక గుజరాత్, మహారాష్ట్రలో అక్కడక్కడా రకరకాల జిల్లాలలో, సంస్థానాలలో పనిచేసి ప్రస్తుతం అహమ్మదాబాదులో మేజిస్ట్రేటుగా పనిచేస్తున్నాడు. అతడి వయస్సు ముప్ఫయి ఎనిమిదేళ్ళు. రగ్బీ స్కూల్, కేంబ్రిడ్జ్ యూనివర్సిటీలో చదువు పూర్తయాక సివిల్ సర్వీస్‌లో చేరాడు. స్వతహాగా సౌమ్యుడు, నిశితమైన వ్యక్తిత్వం కలవాడు. అతడి తండ్రి లండన్‌లో బారిస్టర్‌గా పనిచేస్తున్నాడు. నిశ్చితమైన ఆదర్శాలు వున్న మనుషులు వీళ్ళు.

ప్రస్తుతం రాబర్ట్ బ్రూమ్‌ఫీల్డ్ ఓ చిత్రమైన సమస్యలో ఇరుక్కుని

(మిగతా 34వ పేజీలో)

## సమస్యాపూరణం

22-9-89 సంచికలో యిచ్చిన సమస్యకి విశేషంగా ప్రతిస్పందన వచ్చింది. చాలా చక్కని పూరణలు అధిక సంఖ్యలో రావడం సంతోషకరం. విజేతలు యిద్దరినీ అభి నందిస్తూ, బహుమతి మొత్తం చెరి పాతిక రూపాయిలు పంపే ఏర్పాటు చేస్తున్నాము.

సమస్య

'మనసుకే కళ్ళుంటే!!'

*మనసుకే కళ్ళుంటే
'మన'(ను) కవి ఆత్రేయ
కళ్ళు మూసేవాడా?
మనలను ఏడిపించేవాడా?

— కె.వి.మధుసూదన్‌రావు, కాకినాడ

*మనసుకే కళ్లుంటే
మహాద్భుతాలు జరుగుతాయ్!
పెళ్ళికూతురు తలపుల్లోని బాయ్‌ఫ్రెండ్
పెళ్లికొడుకు "మనసు కళ్ళకి" దొరికి పోతాడు.

అత్తగారి వాళ్ళో అగ్గిపెట్టె, చేతిలో కిరసనాయిలు డబ్బా
కాబోయే కోడలికి పెళ్లి చూపుల నాడే కనిపిస్తుంది!
ఆఫీసులో సాఫీగా స్టెనోతో సాగుతున్న
శ్రీవారి 'ప్రేమాయాణం' శ్రీమతి మనసు
టి.వి.లో సీరియల్‌గా సాగుతుంది.

— దంతుర్తి చిన రామచంద్రరావు,
రామచంద్రాపురం

రు. 25
గెలుపొందండి
ఈ వారం
సమస్య :
'వెన్నెల'

(8వ పేజీ తరువాయి)

వున్నాడు. అతడి చదువు సంధ్యలు, ట్రెయినింగ్, బాక్‌గ్రౌండ్, అనుభవం-ఇవేవీ ప్రస్తుత పరిస్థితికి అతడిని సిద్ధం చేయలేకపోయాయి.

ఆ సమయం చారిత్రక శక్తుల సమాగపు కాలమని, ప్రతి సంఘటనా ఆ శక్తుల సయ్యాటలకి నాంది పలుకుతాయనీ, ఒకోసారి ఘోర పరిణామాలకి దారితీస్తాయని, తిరుగులేని విధంగా చరిత్రని మార్చివేస్తాయని అతడికి చూచాయగా తెలుసు. తను నిమిత్తమాత్రుడు. కాని తన భుజాలమీద వున్న గురుతర బాధ్యతని అతడు మరిచిపోలేదు. ఎంతో మెలకువతో జాగ్రత్తగా తాను వ్యవహరించాలి. తన ప్రతి మాటా, ప్రతి పనీ న్యాయమార్గంలో వుండేలా చూసుకోవడం తన విధి.

కాని ఏది న్యాయమార్గం?

ఏది ధర్మం?

— అతడికి స్పష్టంగా తెలియలేదు. అతడికి తెలిసినది ఒకటే. తను ఓ సామాన్యపు ఉద్యోగి. తనకి తెలిసిన విధంగా న్యాయబద్ధంగా తన ఉద్యోగ ధర్మాన్ని నిర్వహించాలి. ఇలాంటి సమయాల్లో ఎవ్వరూ చెప్పలేరు ఏమి చెయ్యాలో.. ఎవరి సలహాలూ,ఎవరి సహాయమూ ఇప్పుడు పనిచెయ్యవు.

అందువల్ల అతడి ఆందోళనలో అర్థముంది.

రేపు తనముందు కోర్టులో ఓ నేరస్తుడు నిలబడబోతున్నాడు.

అతడు చేసిన నేరం?

సెడిషన్! రాజద్రోహం!!

శిక్ష?

ఎన్నో ఏళ్ళ కారాగార శిక్ష!


ఎవరీ ప్రత్యేకమైన వ్యక్తి?

బ్రిటిష్‌వారు సరిగా అంచనా వేయలేకపోయిన మనిషి, ఎవరూ సరిగాఅర్థం చేసుకోలేని విచిత్ర వ్యక్తి!

అతడి పేరు మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధీ!

బ్రూమ్‌ఫీల్డ్ ఆ రాత్రి గాంధీ హిస్టరీ షీట్ తెప్పించి చదివాడు. అతడు వ్రాసిన వ్యాసాలు, అతడి ఉపన్యాసాల టెక్స్టు.. అన్నీ చదివాడు.

గాంధీ పుట్టింది అరేబియన్ సముద్రపు వొడ్డున వున్న గుజరాత్ రాష్ట్రంలోని పోర్‌బందర్‌లోని ఓ వైశ్య కుటుంబంలో. లండన్‌లో బారిష్టర్ చదివాడు. యవ్వనపు రోజుల్లో ఫాషనబుల్ డాండీ! ఆంగ్ల సంప్రదాయాల మీదా వేష భాషల మీదా మక్కువ వున్నవాడు. ఎత్తయిన తెల్లటి స్టిఫ్ కాలర్‌లు వున్న షర్ట్‌లు వేసుకుని వాటి మీద డార్క్ సూట్‌లు ధరించేవాడు. మంచి పోజుల్లో దర్జాగా ఫోటోలు తీయించుకున్న మనిషి. ఆ ఫోటోలలో పెద్ద పెద్ద చెవులతో, మీసాలతో క్రాఫ్ చేయించుకున్న హెయిర్‌స్టయిల్‌తో సౌమ్యమైన కళ్ళతో చూసే వ్యక్తి కనిపిస్తాడు. చతుర సంభాషణ... స్మాల్ టాక్ ఆంగ్లంలో చేయగల ప్రావీణ్యం వుండేది. కొన్నాళ్ళు వయొలిన్ వాయించడం కూడా నేర్చుకున్నాడు. ఆ పైన దక్షిణాఫ్రికా వెళ్ళి డర్బాన్ నగరంలో న్యాయవాద వృత్తి ప్రారంభించాడు. అక్కడ నుండి మెల్లమెల్లగా రాజకీయాలలో ప్రవేశించి దక్షిణాఫ్రికాలో ఇండియన్ కమ్యూనిటీ హక్కుల కోసం,ఆత్మగౌరవం కోసం ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నాడు.




1914లో ఇండియా తిరిగి వచ్చి దారీ తెన్నూ గమ్యం లేని నేషనలిస్ట్ మూవ్‌మెంట్‌లో దుమికాడు. మొదట సహాయ నిరాకరణ... హోమ్‌రూల్... ఆ పైన సర్వస్వతంత్రాల వివాదాలకి దారితీశాడు.

ఇదే సమయంలో విదేశీ దుస్తులను, విదేశీ వస్తువులనూ విసర్జించి పక్కా స్వదేశీయుడిలా, ఈ దేశంలో కోట్లాలుగా వున్న పేద ప్రజలలో ఒకడుగా దుస్తులు ధరించడం ప్రారంభించాడు. శాకాహార భోజనం... పాలు... పండ్లు... అతడి ఆహారం.

కాలం గడిచిన కొద్దీ ప్రతిక్షణం తన భవిష్యత్‌తో బాటు దేశ భవిష్యత్తును కూడా మార్చేస్తూ చాప క్రింద నీరులా, సౌమ్యంగా ఎవరికీ తెలియనీయకుండా ఆంగ్ల రాజ్యానికి ముప్పు తెస్తున్నాడు.

గాంధీకి రడ్‌యార్డ్ క్లిప్లింగ్ పద్యం IF అంటే ఇష్టం.

రెవరెండ్ ఆల్‌ఫ్రెడ్ న్యూమన్ రచించిన 'లీడ్ కైండ్లీ లైట్' అంటే అతడికి ప్రాణం.

ఒకనాటి పూర్తి ఆంగ్లో స్టైల్.

ఈనాటి పదహారణాల ఇండియన్. స్వదేశీ విలువలపట్ల ప్రజలకి మక్కువ కలిగేలా చేస్తున్నాడు.

ఆంగ్లేయులు తమ క్లబ్‌లలో, తమ పార్టీలలో గాంధీ గురించి కొద్ది గౌరవంతో, ఎంతో మలకనతో, చాలా భయంతో మాట్లాడుకునేవారు.

"ఈ గాంధి పెద్ద న్యూసెన్స్‌గా తయారవుతున్నాడు బిల్లీ."

"ఎస్. టెరిబుల్ న్యూసెన్స్ శామ్"

"అన్ని సార్లు నిరాహార దీక్ష చేస్తాడు. చచ్చేదాకా ఎందుకు చేయడో అర్థం కాదు. ఇతడు తిండి మానేయగానే ఈ దేశప్రజలు తిరగబడి పోతున్నారు. ఎలా హాండిల్ చేయాలో తెలియకుండా వుంది. అసలు తిండిలేని పేదవలందరూ ఎవడో ఓ మనిషి నాలుగు రోజులు తిండి మానేస్తే ఇంత రియాక్షన్ రావడం మీనింగ్‌లెస్ కదూ?"

"ఎస్."

"మనం చాలా కఠినంగా వ్యవహరించాలి."

"ఎస్. ఎస్."

అతడి మీద అశ్లీలపు జోకులు వేసుకుని నవ్వుకునే వారు.

నేకెడ్ ఫకీర్ జోకులతో పుట్టిన నవ్వులతో క్లబ్ వరండాలు, డైనింగ్ హాల్స్, బార్ రూంలూ మార్మ్రోగేవి.

కొందరు ఆంగ్లేయాధికారులు గాంధీ పేరెత్తిన సర్వెంట్స్‌ని కొరడాలతో చావగొట్టేవారు.

ఆంగ్లేయులు గాంధీతో ఎలా వ్యవహరించాలో తెలియక తికమక పడ్డారు-తప్పులు చేశారు.

మహాత్మా గాంధి కోట్లాది ఈ దేశ ప్రజలకి నోటి మాట.

వారి ఆశలకి కేంద్ర బిందువు.

అతడి పేరు వింటే ఈ దేశ ప్రజల వొళ్ళు పులకరించేది.

ఈ దేశ ప్రజల గుండెల్లో అతడు ఆశాదీపాలు వెలిగించాడు. శతాబ్దాల తరబడి ఈ ప్రజలకి నిజమైన సుఖ సంతోషాలు తెలియవు. ఎవరో వొకరు వచ్చి తన్ని, తితకబాది, చంపి వారిని బానిసలుగా మార్చి చెలాయిస్తున్నా అది తమకు దేవుడిచ్చిన వరం, కర్మఫలం అని భావించి ఆనందంగా బ్రతికే వారీ ప్రజలు. వారి వెన్నెముకలు ఎవరెవరో విరిచి తీసేశారు. వారి గుండెల్లోని ఆత్మవిశ్వాసాన్ని

ఎవరెవరో ఇగిర్చివేశారు. వారి రక్తంలోని వేడిని ఎవరో చల్లార్చివేశారు. వారి మనస్సుల్లోని కలలని ఎవరో పూర్తిగా నేలరాసి పీడకలలు నిజాలుగా, వారికి దైనందిన జీవిత కార్యక్రమాలుగా చూపించి ఎవరెవరో వారిని యుగయుగాలుగా మోసం చేశారు. రాజులు... మహారాజులు... నవాబులు, చక్రవర్తులు... రాజ్యాధినేతలు... ఇన్వేడర్స్... మ్లేచ్ఛులు... గవర్నర్ జనరల్స్... అందుకే వారిలో నిర్లిప్తత పెరిగిపోయి నిరాసక్తంగా బతికేస్తున్నారు. ఏం జరిగినా వారికి పట్టదు.

ఇలాంటి ప్రజలకి అతడు సూర్యుడిలా ప్రభవించాడు.

అతడు సన్నటి మనిషి.

అతడు నల్లటి మనిషి.

ఐదడుగుల నాలుగంగుళాల ఎత్తులో వుండేవాడు.

గుండ్రటి ఇనుప ఫ్రేముల్లో వుండే కళ్ళద్దాలు పెట్టుకుని ఈ ప్రపంచం వంక దయతో, ఆర్ద్రతతో చూసే అతడి కళ్ళల్లోని లోతైన భావాలు ఎవరికీ అర్థం కావు. బోసినవ్వులో పసితనం, వర్ణనాతీతమైన మానవత్వపు నిగూఢత. ఎవరికీ అందుబాటులో లేని ఎవరూ ఇదీ అని చెప్పలేని వ్యక్తిత్వం అది.

అతడి కళ్ళల్లోంచి ఏదో తెలియని మానవాతీత శక్తి కనిపిస్తూ వుంటుంది అన్నారు అతడి ప్రియశిష్యుడు, భావి భారత ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ.

అతడిలో అమాయకత్వం వుంది.

అతడిలో మొండితనం వుంది.

బ్రిటిష్‌వారు అతడి రాజకీయ కార్యక్రమాలతో నిరాహార దీక్షలతో విసుగెత్తిపోయేవారు ఇతడు తన నిరాహార దీక్షలతో తమ ప్రాణాలు తీస్తున్నాడని.

(గాంధీకి, ఆంగ్లేయులకి,ముఖ్యంగా ఈ దేశ ప్రజలకి రానున్న దశాబ్దాలలో, మారిన చరిత్రలో, ఈ నిరాహార దీక్షలే హాస్యాస్పదంగా తయారవుతాయని, అవి సత్యాగ్రహానికి బదులు అన్యాయపు కార్యక్రమాలకి ప్రతీకలుగా పరిణమిస్తాయని, గాంధీ చేపట్టిన కార్యక్రమాలకి పేరడీలుగా తయారై ప్రజలని బ్రతకనీయకుండా హింసిస్తాయనీ వారికే తెలియదు. రిలే హంగర్ స్ట్రైకుల కాలం వస్తుందనీ,కార్యకర్తలు మూడుపూటలా బిరియానీలు తిని, సారా తాగి, పూలమాలలతో వేదిక మీద కూర్చుని పోరాటాలు సాగిస్తారని, నిరాహార దీక్ష పాటించే రోజుల్లో మంచి పోతుల్లా బలిసి బరువు పెరిగిపోతారని, ఇటువంటి కార్యక్రమాల వల్ల ఉద్యమాలు ప్రజల సానుభూతిని కోల్పోతాయని వారు వూహించలేదు.)

గాంధీ సమక్షంలో ప్రశాంతత లభిస్తుందనే వాడుక వుంది.

గాంధీ చల్లని మలయమారుతం లాంటి మనిషి.

మనశ్శాంతి నిచ్చి ఆహ్లాదం కలిగించే మంచి మనిషి.

గాంధీ ఈ కాలపు మనిషి.

ఈ సమయం సృష్టించిన కాలమాన పరిస్థితులు, చారిత్రక శక్తులు పుట్టించిన వ్యక్తి, కాలాన్నీ, చరిత్రనీ తన వ్యక్తిత్వంతో ఆత్మస్థైర్యంతో ఋజువర్తనతో మార్చివేసిన మనిషి.

అతడిలో విశ్వ జనీనత వుంది. అవకాశం, కాలమూ, పరిసరాలూ, ఇతర మనుషులు అన్నింటినీ తన అవసరానికి మలచుకోవడంలో సామర్థ్యం వున్న మనిషి.

అతడి కాలం ఈ శతాబ్దపు పూర్వార్థం.

ఇది యుగసంధి సమరం.

ఈ శతాబ్దపు పూర్వార్థంలో ప్రపంచ చరిత్ర మార్చేసిన సంఘటనలు ఎన్నో జరిగాయి. విప్లవాలు... ప్రపంచ యుద్ధాలు... అణు శక్తి రహస్యాలు తెలియడం... ఎయిరో డైనమిక్స్... విమానాలు... రాకెట్లు... టెక్నాలజీ... మానవ జీవన మార్గంలో అనూహ్యమైన మార్పులు తెచ్చాయి. ఎసాసినేషన్స్...

## ఆటోగ్రాఫ్-
## ఫోటోగ్రాఫ్



ఆంధ్రదేశంపై అలిగిన ప్రముఖ సంగీత మూర్తి-కర్ణాటక సంగీతాన్ని జాతీయ స్థాయి జనబాహుళ్యానికి దగ్గరగా తెచ్చేందుకు తనదైన బాణీలో గుక్క తిప్పకోకుండా కృషి చేస్తున్న

### డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ

సేకరణ: పి.ఉమామహేశ్వరరావు, కపిలేశ్వరపురం

టెర్రరిజమ్... మారణ హోమాలు... ఆష్విట్జ్... రీగా... బ్యాలెన్స్... కాన్‌సెంట్రేషన్ కాంప్స్... నరమేధం అవిచ్ఛిన్నంగా జరిగింది.

**NO QUIET ON ANY FRONT!!**

చరిత్ర ఎన్నో రకాలుగా మారిపోయింది. ఒకనాటి సామ్రాజ్యాలు నేలకరిచి ముక్కలు చెక్కలై చరిత్ర గర్భంలో కలిసిపోయాయి. పాలక జాతులు అనాథలుగా వేరే దేశాలకి పోయి తలదాచుకున్నారు. ఇది విప్లవాల సమయం. నియంతల పైశాచిక ప్రవృత్తికి భూమి మీద గుర్తులు మిగిలే సమయం. నెత్తుటి వరదలు పారిన కాలం... హాహాకారాలతో హింసతో పొగతో భూమి ఉక్కిరిబిక్కిరైన దుష్టకాలం... ఇతర ప్రాచీన దేశాల్లోని రాజరికాలు పోయాయి.

ఆంగ్ల పాలకులు తోకలు ముడుచుకుని అన్ని ఖండాల నుండీ తమ ద్వీపభాగానికి వెళ్ళిపోయారు. వారి వెంట లక్షలాది మంది ఆసియన్లు బ్రిటిష్ పాస్‌పోర్టులతో వెళ్ళి ఇంగ్లండ్‌ని ఆసియన్ దేశస్తుల మయం చేశారు. తెల్లవాళ్ళ గుండెలు ఝల్లుమనేలా... ఇప్పుడు రేషియల్ ఘర్షణలు ఇంగ్లీషు నేల మీద... వేరే దేశాల్లో కాదు... గాడ్స్ ఓన్ కంట్రీలో జరుగుతున్నాయి.

**INEXORABLY HISTORY IS CHANGING!**
**ENGLAND WAS GOD'S OWN COUNTRY!!**
**AND GOD IS AN ENGLISHMAN!!!**

కాని ఇండియా వెనుకబడిన దేశం. దెబ్బతిన్న పక్షిలాంటి దేశం.

ఇది ధర్మభూమి!

ఇది కర్మభూమి!!

ఈ ప్రజలకి స్వాతంత్ర్యం కావాలి. మార్గమేమిటి? అది గాంధీ సమస్య. విడిపోయి వేరువేరుగా బ్రతుకుతున్న మానవ సమాజ సముదాయాలకి కలయిక తేవాలి. వారి భాషలు వేరు. వారి ఆచార వ్యవహారాల్లో భోజన రీతుల్లో తేడాలున్నాయి. అందరినీ దగ్గరకు తెస్తే, అందరినీ సంఘటితపరిచే ఓ మార్గం చూపితే, వారు వైరుధ్యాలు మరచి పని చేయగలిగితే తన మార్గం సుగమమవుతుంది. ఈ సూక్ష్మ రహస్యం గాంధీకి తెలుసు. ఆంగ్ల రాజ్య ప్రభువులు అతడి ప్రతి చర్యనీ నిశితంగా పరిశీలించి విశ్లేషించి చర్యలు తీసుకునేవారు.

ఎన్నో ఏళ్లనాడు లార్డ్ మింటో అన్నాడు:

"మనమందరం ఈ దేశంలో సామాన్య యాత్రికులం. కేంప్‌కి వచ్చి వున్నాం. ఏదో ఒకనాడు మన దేశానికి మనం పోక తప్పదు. మార్చ్ చేయక తప్పదు."

మూడు వందల ఏభై ఏళ్ళ సుదీర్ఘ యాత్ర సాగింది ఈ దేశంలో.

కాని, ఆంగ్లేయుల మనసుల్లో ఎప్పుడూ భయాందోళనలు మిశ్రమంగా


6-10-89 ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

వున్న అనిశ్చిత భావం. PERPETUAL INSECURITY

గాంధి దృష్టిలో ఈ దేశానికి స్వతంత్రం సిద్ధించడం ముఖ్యమైన అంశం. దానికి సూత్ర బద్ధమైన ఒక ప్రణాళికను తయారుచేశారు. స్వాతంత్ర్యం సంపాదించడానికి గాంధీ వేసిన ప్లాన్ విప్లవాత్మకమైన మిశ్రమం. అందులో తప్పులు, ఒప్పులు, విద్వేషక సిద్ధాంతాలు, పరస్పర విరుద్ధమైన నమ్మకాలు, అవశ్యపు వూహలు కలగలుపుగా వున్నాయి. దానికి కారణం గాంధీ కాదు. ఈ దేశ చరిత్ర... ఈ దేశ సంస్కృతి... ఈ దేశ ప్రజలు.

ఆ మిశ్రమంలోని భాగాలివి:

సామాజిక సిద్ధాంతాలు... రాజకీయ వేదాంతం... మత సిద్ధాంతాలు... నమ్మకాలు... జాతి గర్వం... వ్యక్తిగత సహజమైన జ్ఞానం - అన్ని శక్తులనీ సమన్వయ పరిచి ఆయుధంగా చేసి వాడడం అననుకూలతను అనుకూలతగా మార్చుకోవడం... బలహీనతను బలంగా రూపొందించడం, దారిద్ర్యాన్ని శక్తివంతంగా ప్రపంచ ప్రజలకి హైలైట్ చేసి వారి సానుభూతిని సంపాదించడం- ఇవీ గాంధీ ప్లాన్‌లోని ముఖ్య భాగాలు...

ఆ ప్లాన్ పేరు సత్యాగ్రహం!

అది సామాన్యమైన మాట.

కాని అపారమైన శక్తిని పుట్టించగల అపూర్వ పదం. వజ్రాయుధం వంటిది.

సామ్రాజ్యవాదుల బలం అంతా వారి మిలిటరీలో వారి తుపాకులలో వారి ఫిరంగులలో వారి బాయ్‌నెట్లలో వున్నది అని గాంధీకి తెలుసు. సత్యాగ్రహం దానికి పూర్తిగా భావ విరుద్ధం. గాంధీ మాటలలో బలవంతుడైన విరోధిని ఓడించడానికి వ్యక్తి తనను తానే శిక్షించుకోవడం. పైగా ఈ ఆయుధాన్ని వ్యత్యాసాలు లేకుండా ప్రయోగించవచ్చు. ఈ ఉద్యమం ద్వారా గాంధీ ముక్కలు ముక్కలుగా విడిపోతున్న జాతి శకలాల్ని, భారత జాతీయ జీవనంలోని అసంతృప్తిని, అవమానతల్ని సామాజిక, ఆర్థిక, రాజకీయ, చారిత్రక శక్తుల్ని కలిపి జాతిని జాగ్రుతం చేసే మహత్తర శక్తిని రూపొందించి బరి మీదికి వదిలారు.

సత్యాగ్రహం అన్నది ఆయుధం.

సాధించ వలసిన ధ్యేయం స్వరాజ్యం.

అది భారత దేశంలోని అందరు ప్రజల సమిష్టి గమ్యం.

పరదేశస్తులు ఏలినంత వరకు ఈ దేశానికి భవిష్యత్తు లేదు అన్నది అతడి నమ్మకం.

ఈ దేశస్తులకి గాంధి దేవుడిలాంటి వాడు అయ్యాడు. అతడు ఏమైనా చేయగలడని వారి నమ్మకం. అద్భుతాలు చేయగలడని, తమ జీవితాలు అతడి చేతులలో క్షేమంగా వుంటాయని వారి నమ్మకం. వారి మనసుల మీదా వారి నమ్మకాల మీదా గాంధీకి వున్న అధికారానికి తిరుగులేదు. మొత్తం దేశ ప్రజలు అతడి సమ్మోహన శక్తికి దాసులై పోయారు. అతడి మెస్మరిక్ స్పెల్‌లో పడిపోయి మంత్రముగ్ధులులా వుండిపోయారు.

అన్ని రిపోర్టులూ చదివి ఆ రాత్రి చాలా లేట్‌గా రాబర్ట్ బ్రూమ్‌ఫీల్డ్ నిద్రపోయాడు. నిద్రనిండా ఏవేవో అర్థంలేని పిచ్చిపిచ్చి కలలు.

పంధొమ్మిది వందల ఇరవైలో గాంధీని రాజద్రోహి నేరం మీద అరెస్టు చేశారు. ఆ కేసు జడ్జి రాబర్ట్ బ్రూమ్‌ఫీల్డ్ కోర్టులో విచారణకి వచ్చింది. ముద్దాయిని హాజరుపరిచారు. ఆ కేసు గాంధి స్వరాష్ట్రమైన గుజరాత్‌లోని అహ్మదాబాద్ నగరం వెలుపలవున్న సర్క్యూట్ హౌస్‌లో విచారణకి వచ్చింది.

అది మామూలు కోర్టు గది కాదు. క్యాంపులకి వచ్చే అధికారులు బసచేసే వసతి గృహం. నగరంలో అయితే జనం విరగబడి వస్తారన్న కారణం వల్లనే ఆ సర్క్యూట్ హౌస్‌ని సెలెక్ట్ చేయడం జరిగింది. పైగా బ్రిటిష్ కంటోన్మెంట్ అక్కడికి దరిదాపుల్లో వుంది, ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే అదుపు చేయడానికి వీలుగా. కోర్టు రూం చాలా సాధారణంగా వుంది.

యూరోపియన్ పోలీసులు ద్వారాన్ని కావలా కాస్తున్నారు. ముందు సీట్లలో కొద్దిమంది ఇంగ్లీషు అధికారులు కూర్చుని వున్నారు. అడ్వొకేట్ జనరల్ సర్ థామస్ స్ట్రాంగ్‌మన్ ఈ కేసులో వాదించడానికి ప్రత్యేకంగా బొంబాయి నుంచి వచ్చాడు. వాతావరణంలో టెన్షన్ వుంది. ఉద్రేకం... సస్పెన్స్...

ఈ కేసులో ఏమి జరగబోతున్నదో అని భారత దేశంలోని ప్రజలందరూ ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. ప్రపంచంలోని మేధావుల దృష్టి కూడా ఈ కేసు మీదనే వుంది!

ఆ గదిలో సాక్షులు, ముద్దాయిలూ నిలబడడానికి కావలసిన బోనులు లేవు.

చూడడానికి వచ్చిన కొద్ది మంది ప్రేక్షకులలో గాంధీ అనుయాయులు ఇద్దరు వస్త్రాలు ధరించి వున్నారు.


అప్పుడు గాంధీ ఆ గదిలో ప్రవేశించాడు.

ప్రేక్షకులు గౌరవంతో ఆరాధనతో నిలబడి కళ్ళద్దాలలోంచి అతడి వంకకు చూశారు. ఆంగ్లేయులు నేకెడ్ ఫకీర్ కేసి చులకన భావంతో చూశారు.

జడ్జి బ్రూమ్‌ఫీల్డ్ గౌరవంతో తెలియకుండా నిలబడ బోయి తమాయించుకుని కూర్చుండిపోయాడు. గాంధీ మీద తనకి గౌరవం వుండవచ్చు కాని ప్రస్తుతపు పరిస్థితిలో తమ భూమికలు జడ్జి, ముద్దాయి. సభా గౌరవం పాటించడం మంచిది అని తోచింది.

ఇద్దరు ధోవతి మాత్రమే కట్టుకుని వేరే ఇతర దుస్తులు లేకుండా పై భాగంలో అనాచ్ఛాదితంగా వున్నాడు గాంధి.

కేస్ నెంబర్ 45. అహ్మదాబాద్ సెషన్స్‌లో ప్రారంభమైంది.




''కవిత్వం రాయడానికి పుస్తక పఠనం చాలదు. కవి అన్నవాడికి చెవిలోపల మరో చెవి వుండాలి. ప్రజల సంభాషణలను ఎప్పటికప్పుడు వినడమే కాక లోపలి చెవితో గ్రహించి దాన్ని మనసులో రికార్డు చేసుకోవాలంటారు మహాకవి కృష్ణశాస్త్రి'' అని శాస్త్రిగారి అభిప్రాయాన్ని వివరిస్తున్న మిత్రుణ్ణి అడ్డుకొని రసజ్ఞ శేఖరుడు ఎమ్వియల్ ''కవికి 'లో చెవి' వుండాలంటారు అంతేగా!'' అన్నాడు. శాస్త్రిగారి భావాన్ని క్లుప్తీకరించిన ఎమ్వియల్ నేర్పును 'శభాష్' అని మెచ్చారు మిత్రులు.

సేకరణ: రామమోహనరాయ్

# రెక్స్ ఇంపరేటర్ వెర్సస్ గాంధీ

మార్చి 18, 1922 మధ్యాహ్నం విచారణ ప్రారంభమయింది. గాంధీ చేసిన నేరం రాజద్రోహం.

నేర నిర్ధారణ ఆధారాలు 'యంగ్ ఇండియా' పత్రికలో గాంధీ వ్రాసిన వ్యాసాలు.

గాంధీ తన నేరాన్ని ఒప్పుకున్నాడు. పైగా ఆ విషయాన్ని గట్టిగా నొక్కి చెప్పాడు. నేను నేరస్తుడనేనన్నాడు. అతడి కళ్ళల్లో అనంతమైన ప్రశాంతత వెల్లివిరిసింది.

"యువర్ ఆనర్! నేను ఓ అభిప్రాయానికి వచ్చాను. ఈ దేశానికి ఇంగ్లండ్‌తో వున్న సంబంధం ఈ దేశ క్షేమానికీ, పురోగతికీ శాపంగా పరిణమించింది. ఆ సంబంధాన్ని త్వరగా అంతమొందించాలని కోరుతూ నేను వ్యాసాలు రాసిన మాట వాస్తవమే. అది ఎంత త్వరగా అంతమయితే అంత మంచిది అని నా అభిప్రాయం. ప్రస్తుతం వున్న ప్రభుత్వం మీద అసహనం పెరిగేలా ప్రజలకి బోధించడం నా విధి అని నేనుభావిస్తున్నాను. అందువల్లనే నేను మిమ్మల్ని అర్థిస్తున్నాను. ఈ నేరానికి శిక్షాస్మృతిలో వున్న అత్యధికమైన శిక్ష వేయమని మిమ్మల్ని నేను వేడుకుంటున్నాను. మీ న్యాయ శాస్త్రం ప్రకారం నేను చేసినది ఉద్దేశ్యపూర్వకంగా చేసిన నేరం. కాని నా దృష్టిలో అది ఈ దేశ పౌరుడిగా, నా దేశ క్షేమం కోసం చేసిన నా పరమ ధర్మాన్ని నిర్వహించాననుకుంటున్నాను."

నిద్ర లేమితో బ్రూమ్స్ ఫీల్డ్‌కి కలతగా వుంది. కేసు ధోరణి గందరగోళంగా వుంది. తన కెరియర్‌లో అతడికి ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ ఎదురు రాలేదు. ఇలాంటి విచిత్ర నేరస్తుడు తన ముందు ఎప్పుడూ నిలబడలేదు.

ఆలోచిస్తే ఒకటి నిజమనిపించింది. గాంధీ వాదంలో నిశితమైన సత్యాలున్నాయి. నిబద్ధత వుంది. సత్యాన్వేషణ, దూరపు చూపు, స్పష్టత, సత్య మార్గంలో వుండే బలం, ఆత్మ స్థైర్యం అన్నీ ప్రస్ఫుటంగా కనబడుతున్నాయి.

కోర్టు రూంలో వాతావరణం వేడెక్కింది. గాంధీ మిత్రులు, శిష్యులు అందరూ ఉత్సుకతతో చూస్తున్నారు.

ఆ వేడెక్కిన కోర్టు రూమ్‌లో చెమటతో నల్లగా మెరుస్తూ, సన్నగా ఎండిపోయి ఎముకలు పొడుచుకుని వస్తున్న శరీరంతో ఎగదీసి కట్టిన ధోవతితో నిర్మలంగా, చిలిపిగా తన వంకకే చూస్తున్నాడు గాంధీ. అతడి కళ్ళల్లో మిస్చీఫ్ వుంది. జాలి వుంది. అనంతమైన ఆప్యాయత వుంది.

వ్యక్తులు వేరు, సమస్యలు వేరు. సిద్ధాంతాలకీ, పరిష్కారాలకీ మధ్య వున్న అగాధపు లోతులు అతడికి తెలుసు. అందుచేతనే ప్రశాంతత అతడిలో వెల్లివిరుస్తోంది.

గాంధీ పెద్ద స్టేట్‌మెంట్ ఇచ్చాడు. ఆ వాదంలోని సారాంశం అర్థమవగానే బ్రూమ్‌ఫీల్డ్ ఆశ్చర్యపోయాడు.

**'What a strangeman this Gandhi! What an argument!'**

గాంధీ పెదవుల నుండి వస్తున్న మాటల్ని వింటూ తన చెవులు తానే నమ్మలేకపోయాడు బ్రూమ్స్ ఫీల్డ్.

(మిగతా వచ్చే వారం)

